# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 28.3.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 293 ‖ వెల (Price) రూ.6.50


గురువారం, సూర్యోదయం: 6-14, సూర్యాస్తమయం: 6-29. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: తదియ సాయంత్రం 6-56 వరకు. నక్షత్రం: స్వాతి సాయంత్రం 6-38 వరకు. వర్జ్యం: రాత్రి 12-42 నుంచి రాత్రి 2-26 వరకు. రాహుకాలం: పగలు 1-52 నుంచి పగలు 3-24 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-18 నుంచి పగలు 11-07 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-12 నుంచి సాయంత్రం 4-01 వరకు. అమృతకాలం: ఉదయం 8-57 నుంచి ఉదయం 10-43 వరకు. సంకష్టహర చతుర్థి చంద్రోదయం రాత్రి 9-04.

సన్‌రైజర్స్ హైదరాబాద్
**277-3**
క్లాసెన్, అభిషేక్, హెడ్ వీరవిహారం
పోరాడి ఓడిన ముంబై






రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్‌లో బుధవారం నూతన హైకోర్టు భవనాల నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న సీజేఐ డీవై చంద్రచూడ్, చిత్రంలో హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే తదితరులు

# మౌలిక వసతులతోనే సత్వర న్యాయం

- కోర్టుల్లో పితృస్వామ్యం అవశేషాలు బాధాకరం
- యువ న్యాయవాదులు మార్పు కోరుతున్నారు
- మహిళా జడ్జీల సంఖ్య పెరగడం శుభపరిణామం
- సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ వ్యాఖ్య

**హైకోర్టు నూతన భవనానికి భూమిపూజ**

హైదరాబాద్, మార్చి 27 (నమస్తే తెలంగాణ): మౌలిక వసతులతో కూడిన కోర్టులు ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు దోహదపడతాయని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. అయితే దేశంలోని అనేక కోర్టుల్లో మౌలిక వసతులు లేవని, ఇప్పటికీ పితృస్వామ్య వ్యవస్థలోని అవశేషాలు మిగిలి ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. కోర్టు ఆవరణల్లో మహిళలకు కనీసం విడిగా మరుగుదొడ్లు కూడా ఉండటం లేదని చెప్పారు. ఇలాంటి సమస్యలన్నీ తెలంగాణ హైకోర్టు నూతన భవన నిర్మాణం ద్వారా పరిష్కారం కావాలని ఆకాంక్షించారు. బుధవారం ఆయన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్‌లో వంద ఎకరాల్లో నిర్మించనున్న నూతన హైకోర్టు భవనాల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీఎస్ నర్సింహ, జస్టిస్ పీవీ సంజయ్‌కుమార్, జస్టిస్ ఎస్వీ భట్టి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్‌అరాధే పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ › 9వ పేజీలో




- కత్వ సోయగం.. కనుమరుగు



ఇది నల్లగొండ జిల్లా కనగల్ మండల పరిధిలోని కనగల్ వాగుపై ఉన్న కత్వ.. నిరుడు మార్చిలో పైనుంచి వస్తున్న వరద పరవళ్లతో మత్తడి పోస్తున్న కత్వ సోయగాన్ని చూడటానికి రెండు కండ్లు సరిపోలేదు. ఇదే జిల్లాలోని మునుగోడు నియోజకవర్గం పరిధిలో ఉన్న చండూరు, నాంపల్లి, మర్రిగూడ మండలాల నుంచి వచ్చే వరద నీటితో ఈ కనగల్ కత్వ కనువిందు చేసింది. ఈ సంవత్సరం వరద నీరు రాకపోవడంతో ప్రస్తుతం కత్వను చూసిన రైతులు కన్నీరు కారుస్తున్నరు. నేడు దీని పరిధిలో భూగర్భజలాలు అడుగంటిపోయాయి. ఫలితంగా సాగు, తాగునీటికి ప్రజలకు అవస్థలే మిగిలాయి. › 5

# ఒడుపు లేక వరుణుడిపై నెపం

## నీటి యాజమాన్యంలో రాష్ట్ర సర్కారు విఫలం

## 2023-24లో సాధారణం కంటే 5% అధిక వానలు

**33 జిల్లాల్లో ఐదింట అధికం**

**25 చోట్ల సాధారణం**

- అయినా లోటు వర్షపాతమేనంటున్న ప్రభుత్వం
- లెక్కలు విస్మరిస్తున్న ముఖ్యమంత్రి, మంత్రులు
- చెరువులు నింపక పాతాళానికి భూగర్భ జలాలు

అలవిగాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు రైతులను మభ్యపెట్టేందుకు ఏకంగా వరుణదేవుడిపై అభాండం మోపుతున్నది. ఉమ్మడి రాష్ట్రంలో పుష్కలంగా వర్షాలున్నప్పుడు వరుణుడు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్నాడంటూ వానదేవుడిని సైతం రాజకీయాల్లోకి లాగిన ఆ పార్టీ ఇప్పుడు తమ వైఫల్యంతో వచ్చిన కరువును దాచిపెట్టేందుకు ఆ వరుణుడిపైనే నింద వేస్తున్నది. వర్షాలు సరిగా కురవకపోవటంతోనే ఈ పరిస్థితి అంటూ బుకాయిస్తున్నది. › 5



### పంటలు ఎండిపోయి మరో రైతు ఆత్మహత్య

నల్లబెల్లి, మార్చి 27: నీళ్లు లేక పంటలు ఎండిపోవడం.. చేసిన అప్పుల తీర్చే మార్గం లేక వారం క్రితం ఆత్మహత్యకు యత్నించిన ఓ రైతు చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి › 5వ పేజీలో

## ఉప్పల్‌లో నయా రికార్డు

వేసవి వేళ ఉప్పల్ స్టేడియం పరుగుల జడివానలో తడిసి ముద్దయింది. బుధవారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన పోరులో సన్‌రైజర్స్ హైదరాబాద్ భారీ విజయాన్నందుకుంది. క్లాసెన్, అభిషేక్‌శర్మ, ట్రావిస్ హెడ్ అర్ధసెంచరీల వీరవిహారంతో హైదరాబాద్.. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక (277-3) పరుగుల రికార్డును సొంతం చేసుకుంది. 11 ఏండ్ల ఆర్సీబీ(263-5) రికార్డును బద్దలు కొడుతూ హైదరాబాద్ నయా రికార్డు సృష్టించింది. లక్ష్యఛేదనలో ముంబై చతికిలబడింది. -ఆటలో..

# కేరళ సీఎం కూతురిపై ఈడీ కేసు



- తృణమూల్ నేత మహువా మొయిత్రాకు నోటీసులు
- గోవా ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడికి సమన్లు జారీ
- ఆప్ పాలిత పంజాబ్‌లో అధికారుల ఇండ్లల్లో సోదాలు
- ఢిల్లీ ఆప్ నేత దీపక్ సింగ్లా నివాసంలోనూ తనిఖీలు
- ఉత్తరాఖండ్ కాంగ్రెస్ నేత హరక్‌సింగ్‌కు తాఖీదులు

## ఎన్నికల వేళ విపక్ష నేతలపై ఈడీ దాడులు ముమ్మరం

లోక్‌సభ ఎన్నికలు సమీపించిన వేళ ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులను తీవ్రతరం చేసింది. కేసులు.. నోటీసులు.. సోదాలతో ఆయా పార్టీల నేతలను ఒత్తిడికి గురిచేస్తున్నది. బుధవారం వివిధ రాష్ట్రాల్లో దాడులు నిర్వహించింది. ప్రధానంగా ఆమ్ ఆద్మీ పార్టీని లక్ష్యంగా చేసుకున్నది. ఆ పార్టీ ఢిల్లీ నేత దీపక్ సింగ్లా నివాసంలో సోదాలు జరిపింది. ఆప్ అధికారంలో ఉన్న మరో రాష్ట్రమైన పంజాబ్‌లోనూ తనిఖీలు చేపట్టింది. ఆ పార్టీ బలంగా ఉన్న గోవాలో పార్టీ కన్వీనర్‌కు నోటీసులు జారీ చేసింది. కేరళ సీఎం విజయన్ కుమార్తె వీణా విజయన్‌పై కేసు నమోదు చేసింది. తృణమూల్ కాంగ్రెస్ ఫైర్‌బ్రాండ్ మహువా మొయిత్రాకు నోటీసులు జారీ చేసింది. ఉత్తరాఖండ్ మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత హరక్ సింగ్ రావత్‌కూ నోటీసులు ఇచ్చింది. మరోవైపు, మద్యం పాలసీ కేసులో ఈడీ తనను అరెస్ట్ చేయడాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఊరట లభించలేదు. అరెస్ట్ విషయంలో జోక్యం చేసుకునేందుకు కోర్టు నిరాకరించింది. మరోవైపు మద్యం విధానానికి సంబంధించిన నిజానిజాలను కేజ్రీవాల్ కోర్టులోనే వెల్లడిస్తారని ఆయన సతీమణి సునీతా కేజ్రీవాల్ చెప్పారు. › 7

### సెకనుకు 301 టెరాబైట్ల వేగం!

- సగటు బ్రాడ్‌బ్యాండ్ కంటే 45 లక్షల రెట్ల స్పీడ్
- ఇంటర్నెట్ వేగంలో యూకే పరిశోధకుల రికార్డు › 10

### భారత నిరుద్యోగుల్లో 83% యువతే!

- 2000లో 35.2 శాతం
- 2022 నాటికి 65.7శాతం
- విద్యావంతుల్లో పెరిగిన నిరుద్యోగం: ఐఎల్‌వో › 10








## ఇప్పటికైనా సిద్ధమా!

- మల్కాజిగిరిలో పోటీపై రేవంత్‌కు కేటీఆర్ సవాల్
- సిట్టింగ్ ఎంపీ స్థానంలోనే పోటీపడే దమ్ము లేదు
- దమ్ముంటే ఇప్పటికైనా పోటీకి రావాలి.. నేనూ వస్తా..
- ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చెయ్.. మేం వద్దనం
- లంకెబిందెలు కాదు వీధుల్లో ఖాళీ బిందెలు కనిపిస్తున్నయ్
- రేవంత్.. నువ్వు రాహుల్ మనిషివా? మోదీ మనిషివా?
- పరిపాలన చేతగాక లీకువీరుడిగా మారిన ముఖ్యమంత్రి
- 100 రోజుల కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల్లో ఆగ్రహం
- మల్కాజిగిరి, చేవెళ్ల నియోజకవర్గ సమావేశాల్లో కేటీఆర్

› 2

*మల్కాజిగిరిలో పోటీ చేయాలని నేను విసిరిన సవాలుకు రేవంత్‌రెడ్డి పారిపోయాడు. దమ్ముంటే ఇప్పటికైనా మల్కాజిగిరిలో పోటీకి రావాలి. కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి రాజీనామా చేసి వస్తే, నేను కూడా సిరిసిల్లలో రాజీనామా చేసి పోటీలో నిలబడతా.* -కేటీఆర్

## ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు నక్సల్స్ మృతి

**దద్దరిల్లిన దండకారణ్యం**

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్-సుక్మా జిల్లాల సరిహద్దుల్లో గాలింపు



కొత్తగూడెం క్రైం, మార్చి 27: తుపాకుల మోతతో ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం దద్దరిల్లింది. బుధవారం భద్రతా దళాల ఎన్‌కౌంటర్లో ఆరుగురు మావోయిస్టులు మరణించారు. వీరిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా బాసగూడ నదీ ప్రాంతంలో రెండు రోజుల క్రితం ఇన్‌ఫార్మర్ల నెపంతో ముగ్గురు గ్రామస్తులను మావోయిస్టులు హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో › 9వ పేజీలో


